నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

గురువారం 7 డిసెంబర్ 2023 | THURSDAY, DECEMBER 7, 2023 | JAGTIAL | పేజీలు : 8 PAGES




సిరిసిల్లలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్

# సిరిసిల్ల అభివృద్ధి ఆగదు

**ప్రతిపక్షంలో ఉన్నా.. పాలక పక్షంలో ఉన్నా ప్రజల కోసమే పనిచేస్త**

- మీ విశ్వాసాన్ని నిలబెట్టుకుంట ● నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్త
- నన్ను గెలిపించిన మీ అందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్న
- రాజకీయాలు.. పవర్‌పాలిటిక్స్‌లో అన్ని సహజం ● ప్రజా తీర్పును గౌరవిస్తున్నం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్

.. 2లో

‘ఎవరెన్ని ప్రలోభాలకు గురిచేసినా సిరిసిల్ల ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికే ఓటేసి గెలిపించిన్రు. మీ అందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్న. నేను సిరిసిల్ల శాసన సభ్యుడిగా చెప్పుకోడానికి గర్వపడుతున్న. మీ విశ్వాసాన్ని నిలబెట్టుకుంట’ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో అనుకోని ఫలితాలు రావడం కామన్ అని, పవర్ పాలిటిక్స్‌లో అధికారం రావడం పోవడం సహజమని, ఎవరూ నిరాశ చెందవద్దని సూచించారు. సిరిసిల్ల ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం మొదటిసారిగా ఆయన జిల్లాకేంద్రానికి వచ్చారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో బాబా సాహెబ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆ తర్వాత పక్కనే ఉన్న కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉన్నా, పాలక పక్షంలో ఉన్నా.. ప్రజల కోసం పోరాటం చేస్తామని, మీ కోసం కొట్లాడే రామన్న ఉన్నాడన్న ధైర్యం కల్పిస్తానని భరోసానిచ్చారు. ఎట్టి పరిస్థితిలోనూ సిరిసిల్ల అభివృద్ధి ఆగదని, అందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.

**- రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ)**

## అంబేద్కర్‌కు ఘన నివాళి

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతిని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాల వద్ద నివాళు లర్పించి, మహోన్నత వ్యక్తి అని సేవలను కొనియాడారు. కరీంనగర్ కోర్టు చౌరస్తాలో బాబా సాహెబ్ విగ్రహానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పూలమాల వేసి నివాళు లర్పించి మాట్లాడారు. అంబేద్కర్ ఓ కులానికో వర్గానికో చెందినవాడు కాదని, అందరివాడని కీర్తించారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయడమే మనమందించే నివాళి అని చెప్పారు.

**-కార్పొరేషన్, డిసెంబర్ 6**

..లోపలి పేజీల్లో



కార్పొరేషన్: అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్

# తెరపైకి పంచాయతీ పోరు



- 2024 ఫిబ్రవరి ఒకటితో ముగుస్తున్న పాలకవర్గాల గడువు
- సర్పంచ్ ఎన్నికలకు ఎస్ఈసీ కసరత్తు
- ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు
- పోలింగ్ కేంద్రాల వారీగా అధికారులను నియమించాలని ఉత్తర్వులు
- రంగంలోకి అధికారులు

..మధ్యపేజీలో

అసెంబ్లీ ఎన్నికల హడావిడి తగ్గిందో లేదో.. అప్పుడే పంచాయతీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతున్నది. 2024 ఫిబ్రవరి ఒకటితో పాలకవర్గాల గడువు ముగియనుండగా కసరత్తు ముమ్మరం చేసింది. ఎన్నికలు ఎప్పుడు పెట్టినా, వాటిని సమర్థవంతంగా నిర్వహించేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. అయితే పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉండే ఓటర్ల సంఖ్య ఆధారంగా ఎంతమంది ప్రిసైడింగ్, పోలింగ్ అధికారులను నియమించాలో నిర్దేశిస్తూ, స్పష్టమైన ఆదేశాలు జారీ చేయగా, పల్లెల్లో ఎన్నికల సందడి మొదలుకాబోతున్నది.

**- కరీంనగర్, డిసెంబర్ 6 (నమస్తేతెలంగాణ ప్రతినిధి)**

## సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతదే



- ఆదుకున్న సంఘాన్ని గెలిపించుకోవాలి
- టీబీజీకేఎస్‌తోనే కార్మికులకు న్యాయం
- కారుణ్య ఉద్యోగాలిచ్చిన ఘనత కేసీఆర్‌దే
- ఆయన చొరవతోనే కార్మికుల జీవితాల్లో వెలుగులు
- యువతకు ఉపాధి ఇచ్చాం.. సారథ్యానికి అవకాశమిస్తాం
- యూనియన్ నేతల భేటీలో ఎమ్మెల్సీ, టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చ

.. 2లో

## చొప్పదండి.. విలక్షణం

- సిట్టింగులకు కలిసిరాని నియోజకవర్గం
- ఒకసారి గెలిచిన వారికి మరోసారి దక్కని విజయం
- 24 ఏండ్లుగా అదే సంప్రదాయం
- ప్రతి అసెంబ్లీ ఎన్నికలో కొత్త వారికి అవకాశం

..మధ్యపేజీలో



మెజార్టీ నియోజకవర్గాల్లో అభ్యర్థులు రెండు, మూడు సార్లు విజయం సాధిస్తే.. చొప్పదండిలో మాత్రం అందుకు భిన్నమైన సంప్రదాయం కొనసాగుతున్నది. 24 ఏండ్లుగా ఒకసారి గెలిచిన ఎమ్మెల్యేకు మరోసారి అవకాశం ఇవ్వకుండా ప్రజానీకం తీర్పునిస్తున్నది. ప్రతి అసెంబ్లీ ఎన్నికలోనూ ఇక్కడి ఓటర్లు విలక్షణ తీర్పునిస్తున్నారు. ఐదేండ్లకోసారి మార్పును కోరుకుంటూ కొత్త వారికి అవకాశమిస్తున్నారు.

**- గంగాధర, డిసెంబర్ 6**

## ‘పాడి’తో రాబడి

- ఆదర్శంగా నిలుస్తున్న నర్సయ్య దంపతులు
- పాతికేళ్ల నుంచి బర్ల పెంపకం ● రోజుకు 25 లీటర్ల పాల ఉత్పత్తి ● నెలకు వేలల్లో ఆదాయం

..మధ్యపేజీలో